ఆంధ్రభూమి వినోదవాఙ్మయపేజీ

ఆదివారం 16-7-1967

కాళిదాసు కల్పనాశక్తి

ఆంధ్రభాషోద్యానమునవిరిసినకవితా సుమగుళుచ్ఛముల నెత్తావి మారు మూలనున్న రసికశృంగముల కందించి సార్థకతపొంది తదౌచిత్యము నాపాదింప జేసుకొన్న సాహిత్యములలో గన్పించు స్పష్టత, రూఢత, మరెందును గన్పించదు ప్రసిద్ధమయిన సాహితీ పరిధిని విశృంఖలంగా విహరించి చేసిన కవులు, వారి కావ్యాలు సంస్కృత భాషలోనే విశేషాదరణ పొంది అమరత్వం పొందినవి.

కవులు కాలంలోకలిసినా, కావ్యాలు కలకాలం నిలుస్తాయి. ప్రజల జీవన స్రవంతి పరిస్థితులు, రాజులు రాజ్యాలు సంస్కరణలు మొదలగునవి లక్షించుటకు ఆధారములు కావ్యాలే. కవి కోకిలలు భాషావనంలో కవితాకుతీతములు ప్రతిధ్వనింపజేస్తూ, గాన మాధుర్యం చేత జగత్తునే తన్మయత నొందింపజేస్తవి "సుకవితాయద్యర్థరాజ్యేనకిం"

సుమారు 2 వేల యేండ్ల క్రిందటనుండే సంస్కృత కవీకులుదృవిల్లినారు. ఆ రోజులలో ఆంధ్రమునకంత దర్శిష్టుడు లేకున్నను సంస్కృతము సర్వోన్నతముగ వ్యాప్తి గాంచినది. నాటి వాడుక భాషయే సంస్కృతము. అధికారికము లెప్పుడేల, సర్వ భాషలకు మూలము సంస్కృతము. సంస్కృత భాష మృష్టమైనదని నిరూపించుకొన్న కాలము. విక్రమాదిత్యుని ఆస్థానములో అగ్రగణ్యులైన నవరత్నములు అనబడెడు దిగ్గంతులగు పండితులుండెడివారు. భోజుని ఆస్థానములో సంస్కృత కవులందరునూ. వివిధ పాశ్చాత్య భాషలలోని కనుపడింపబడి నేటికిని ప్రదర్శింపబడుచున్న కాళిదాసు, శాకుంతలము అతని పంచకావ్యములలోకెల్ల ప్రశస్తాని గాంచినది. ఇతడు గొప్ప సంస్కృత కవి

ఇతడు క్రీ.పూ.56 వత్సరాబ్దముపాలించిన విక్రమాదిత్యుని ఆస్థానకవిగానియమితుడని పూర్వ కవుల చరిత్ర చెప్పుచున్నది. ఇతనికి భాష కళికాదేవి వరప్రసాదము వలనే అబ్బినది. భారతీయ సంస్కృత వాఙ్మయమున వెలసిన మహాకవులలో అగ్రగణ్యుడు కాళిదాసు. ఇతని జన్మాదికములు నిర్దిష్టముగా చెప్పలేకపోయినను ఉజ్జయినీ నివాసి యనియు, విక్రమాదిత్యుని ఆస్థాన కవియని మాత్రము పండితుల యభిప్రాయము. ఇతని కృతములయిన అన్ని కావ్యములలో కెల్ల మిక్కిలి ప్రాశస్త్యము, వ్యాప్తి గాంచినది "అభిజ్ఞాన శాకుంతలము"

ఆంధ్ర సాహిత్యమున వెలసిన నాటకములకంటె సంస్కృతమున వెలసిన నాటకములకే మహోన్నత స్థానము లభించినది. కావ్యములలోకెల్ల నాటకమునకే రమ్యతసిద్ధించును. దేశకాలపు ఆచార వ్యవహారములు. పూర్వులచరిత్రలు, హితోక్తులు, శాస్త్రకేతిహాసాది విషయముల దృగ్గోచరము చేయును. ప్రదర్శించుటకు యోగ్యమైనది నాటకము. పాత్రౌచిత్యము, భావస్ఫోరకము, భాషా జ్ఞానములు నాటకమునకు కావలసిన ముఖ్యమైన సామగ్రి. ప్రతిభావంతమైన ప్రదర్శన ద్వారా కవియొక్క ముఖ్యోద్దేశ్యములను ప్రస్ఫుటీకరించ గలవాడే నటుడు అన్ని నాటకములకు శిరోధార్యము శాకుంతలము. ప్రకృతి వర్ణనలు, ప్రణయ వృత్తాంతములు. అతి సహజముగావర్ణించి రామణీయకతవాపాదించి చక్కని నాటకీయకరణ మొనర్చినాడు. ప్రజల సాంఘిక నైతిక పతనాలు వాటి నివారణోపాయములు, వాని నాశ్రయించిక పోవడమువలన కలుగు అనర్థాలు, తెలుసుకొని సాంసారిక జీవన పరమార్థులై ఆధ్యాత్మిక వికాసము పొంది మానసిక విలువలు పెంపొందింపజేసుకొని అభ్యుదయసోపానికిపాంథులై చరించుటకు తోడ్పడునని కావ్యములు, ఇందుకు ప్రత్యక్ష కారణమే "అభిజ్ఞాన శాకుంతలము" కవితా ధురీణత్వము, వ్యుత్పత్తి, రమణీయము నాటకమునందు కన్పించును. కథా సంవిధాన్ని ప్రదర్శించుటలో సాయకవాయిక పాత్రల సృష్టించి పాత్రౌచిత్యము గూర్చి ప్రతిభాసంపాద్యముచే మూలకథకు భంగముకాకుండ చిత్రించి పరాకాష్ఠనందుకొనిన నాటకకర్త యీ కాళిదాసు. క్రీ. శ 1789 సం॥ లో జోన్స్ పండితుడు పైదేశిక భాషలలోనికి అనువదించి దాని ని మనోరంజకముగా ప్రదర్శనలిప్పించినాడు.

కావ్యములలోకెల్ల ప్రసిద్ధి నాటకము. నాటకములలోకెల్ల విశిష్టము శాకుంతలము. అందు సాన్నిహిత్య యంకము. ఇందలి నాయకుడు ధీరోదాత్తుడు. సుఖదుఃఖములకు చలించని మహోన్నతుడు. గాంభీర్యలక్షణ సంపన్నుడు. వినయముతో గూడిన ఆత్మ విశ్వాసము గలవాడు. ఆత్మస్తుతిపరాఙ్ముఖుడు. ప్రథమాంకమందు దుష్యంతుని వాహ్యాళి కణ్వాశ్రమ ప్రవేశము శకుంతలా ప్రియంవద ప్రియంవద సంభాషణలు మున్నగునవి పవిత్ర వర్ణితములు దుష్యంతుడు వీరభటానీకముతో తేరి నధిరోహించి యరణ్యమార్గమున సంచరించు నొక సారంగమును వెన్నంటి తరుముచు కణ్వాశ్రమము చేరును. తరలక్షగుల్మాదుల మనంప్రియముగా పెంచుచు సుద్యానవనమందు పచారులు చేయుచు పాదపములనీరు గ్రుమ్మరించుచుండగా యచ్చటికి విచ్చేసిన చంద్రాన్వయ చంద్రుడు తిలకించి యాకురంగ నయనవెలైన పరిగ్రహింపదలెనని సంకల్పించుకున్నాడు. అపురూపవాణితో సుమములతో మురిపెముగా ముద్దాడుచున్న ముగ్ధతో సంభాషించవలెనను

ఎస్. రామానుజాచార్యులు

కోరిక కలుగుట ఇందు సహజము. కణ్వాశ్రమ ప్రాంత పరిసర క్షేత్ర పృథ్వాది వర్ణనలు ప్రకృతములు. ప్రాసక్తిముగా గూర్చిన సంభాషణలు ప్రాణములు. నాయికా విరహవేదనను విని గూడ ఈ షణ్మాత్రతము చలించని నాయకుని ధీరోద్ధతను సభాముఖంపలో చూపకల్గుతాడు. కణకకర్కశ కాఠిల కొచ్చియు, చలించని గాంభీర్యసంపన్నుడు శ్రీరాముడు కూడా ధీరోదాత్తుడే.

శకుంతల సౌందర్యమును డలంచుచు దుష్యంతు డిట్లాశ్చర్యము వెలిబుచ్చుచున్నాడు: ప్రహ్మోదేవుడు లోకోత్తర రూప బృందముల సౌందర్యసారము దీని మనస్సుతోనే మేలచి చిత్తరువందు చేర్చినాడా యని

శ్లో॥ చిత్రేనిచేయ్యపరికల్పిత సత్యయోగరూపోస్మియేన మనసా విధినాకృతానుకృతిరత్న సృష్టిరివధాతుమనాస్తదాసీత్

అనాఘ్రాతం పుష్పం, కిసలయమలూనం కరరుహైః
అనాబిద్ధం రత్నం మధునవమనాస్వాదితరసం
అఖండం పుణ్యానాం ఫలమివచ తద్రూపమనఘం
నజానే భోక్తారం కమిహసమ విస్యాస్యతి విధిః

ఇట్టికల్పనాశక్తి నే మహత్తర సౌందర్యసృష్టినే పక్షతనన్నిష్టమై ఒక్కసారి సర్వేంద్రియ తర్పణగావించగలదు. శ్రవణేంద్రియము తక్కు, తక్కుంగల ఇంద్రియములచే శకుంతల యొక్క భోగయోగ్యమైన సుందరమైన రూపము అనుభవించ దగినది. ఇట్టి సౌందర్య సంపదనెవడు అనుభవించునో! అనియనుట చక్కని మనోభాగము వ్యక్తమగుచున్నది. వాసనచూడనట్టి ప్రసవంబు, నఖండ ఫలద్రుంపనట్టి నూత్నాసమ పల్లవంబు పరులానని క్రొవ్విరితేనే.....భాసురధాత్రిసోయగ మెవండు భుజింపనిరించ్రానెనో యని వీరేశలింగముగారి ఆంధ్రానువాదము-కాళిదాసు భావముల చక్కగా సమన్వయించుకుని వీరనువదించిన పద్యము-బహుసమంజసముగా నున్నది. ఇందు అనాఘ్రాతము. అనాస్వాదితము. అనుపదములు నానా జిహ్వేంద్రియముల ప్రసక్తి కన్పడుచున్నవి. అలూనం కరరుహైః నఖంబులద్రుంపని నూత్నాసమ పల్లవము ఇదిస్పర్శ భావము-స్పర్శనీయమిందు ప్రస్ఫుటము. ఇట్టినవాజ సర్వనలను ఇంద్రియ స్ఫోరకతనే ఉపమానముల ముందుంచుకొని స్వరూప సృష్టి చేసినవాడు ఇటేనాలు గి ద్రియముల కోత్తర రూపస్పందముల నుల్లముసందల పోస్తి చేసెనో

ఇత్తెఱిలీలలాపు మనసీడొడగూడనన్ చెన్నుమీరెడుర్థ దత్తను రామణీయక ముఘాతనమగ తయం దలంపగన్

విధాతసమర్థత యిందు సూచితము. శకుంతల యొక్కరాశి భూతమయిన సౌందర్యమును వర్ణించినప్పుడు తానానందించి పాఠకుల నానందింపజేస్తున్నాడు కవి. సౌందర్యము స్పర్శనీయము, దర్శనీయము. ఘ్రాణనీయము. ఆస్వాదనీయము భోక్తనీయమని పంచేంద్రియ భోగ్యయోగ్యముగా అవస్థాన భేదముల సూచించుచున్నాడు.

శ్లో॥ అనాఘ్రాతం పుష్పం, కిసలయమలూనం కరరుహైః
అనాబిద్ధం రత్నం మధునవమనాస్వాదితరసం
అఖండం పుణ్యానాం ఫలమివచ తద్రూపమనఘం
నజానే భోక్తారం కమిహసమ విస్యాస్యతి విధిః

ఇట్టికల్పనాశక్తి నే మహత్తర సౌందర్యసృష్టినే పక్షతనన్నిష్టమై ఒక్కసారి సర్వేంద్రియ తర్పణగావించగలదు. శ్రవణేంద్రియము తక్కు, తక్కుంగల ఇంద్రియములచే శకుంతల యొక్క భోగయోగ్యమైన సుందరమైన రూపము అనుభవించ దగినది. ఇట్టి సౌందర్య సంపదనెవడు అనుభవించునో! అనియనుట చక్కని మనోభాగము వ్యక్తమగుచున్నది. వాసనచూడనట్టి ప్రసవంబు, నఖండ ఫలద్రుంపనట్టి నూత్నాసమ పల్లవంబు పరులానని క్రొవ్విరితేనే.....భాసురధాత్రిసోయగ మెవండు భుజింపనిరించ్రానెనో యని వీరేశలింగముగారి ఆంధ్రానువాదము-కాళిదాసు భావముల చక్కగా సమన్వయించుకుని వీరనువదించిన పద్యము-బహుసమంజసముగా నున్నది. ఇందు అనాఘ్రాతము. అనాస్వాదితము. అనుపదములు నానా జిహ్వేంద్రియముల ప్రసక్తి కన్పడుచున్నవి. అలూనం కరరుహైః నఖంబులద్రుంపని నూత్నాసమ పల్లవము ఇదిస్పర్శ భావము-స్పర్శనీయమిందు ప్రస్ఫుటము. ఇట్టినవాజ సర్వనలను ఇంద్రియ స్ఫోరకతనే ఉపమానముల ముందుంచుకొని స్వరూప సృష్టి చేసినవాడు ఇటేనాలు గి ద్రియముల ప్రయోజనము కొఱకో ప్రయత్నము చేసెనని, జగద్గురుశాసితము ఆధ్యాత్మిక ప్రాప్తియొసగు "పుణ్యానాంఫలమివ" మనుట చక్కని సందర్భోక్తి. శకుంతల కణ్వాశ్రమము నుండి వెడలినపుడు తాను పెంచిన జింకలతో లతలతో, తలోదరులతో చెప్పివెళ్ళిపోవును. సఖులను విడిపోవునప్పుడు తాను చూపిన ప్రియ భావము దోబ్బతకము. తనుపెంచి పెద్దచేసిన కణ్వుడు అగ్నిహోత్ర యెదుట ప్రదక్షిణ మాచరించమని చెప్పి బుక్కందను చేత ఆశీర్వదిస్తాడు. బుషిసాంప్రదాయము వాత్సల్యమిట సూచితము. కేవలము పెంచిన ప్రేమచేతనే నేనింత బాధపడుచున్నాను. స్వయముగా కన్నవారెంతగా ఆశ్చర్యపడుదురో కదా యని హృదయవేదనను భరించలేని కణ్వుడు: అతడు ఎట్లాబాధపడెనో చూతము.

యాస్యత్యద్య శకుంతలేతి హృదయం సంస్పృష్ట ముత్కంఠయా కణ్ఠ స్తంభిత బాష్పవృత్తి కలుషం చింతాజడం దర్శనం వైక్లవ్యం మమ తావదీదృశమిదం స్నేహాదరణ్యౌకసః పీడ్యన్తే గృహిణః కథంనుతనయా విశ్లేష దుఃఖైర్న వైః

కొందలమందెడెందము, బాష్పరోదనము, దగ్గుతిక, దృష్టి మాంద్యము, స్తంభితుత హృదయము కలిగినవట. ఒకింత ముని శ్వరులే యీ విధంగా బాధపడిన స్వయముగా కనిపించిన గ్రహస్థులెంత కుందుదురోయని పుత్రవాత్సల్యత నిరూపింపజేసినాడు. పితృవాత్సల్యత పుత్ర ప్రేమ, అవ్యాజానురాగము హృదయం గమముగా తెలిపినాడు. ఇంతటి ప్రతిభావంతుని రచనయైన "అభిజ్ఞాన శాకుంతలము" ప్రదర్శనయోగ్యము. కాళిదాసు చిన్న చిన్న వాక్యాలమువలన కథయొక్క పూర్వాపరములు చక్కగా కలుపుటయే గాక మానవునికితెలియనట్టి అంతర్గత ఉదాత్తత భావములు ప్రకటించుటలో మేటి యనిపించుకున్నాడు. కాళిదాసు రామణీయతకు ప్రకృతి సౌందర్య వర్ణనలు, సహజ పాత్ర చిత్రణ స్వభావములు చక్కగా గూర్చినాడు. నేటి యనేడు పాశ్చాత్య శాస్త్రజ్ఞుడంటవాడు శాకుంతలనాటకమును ప్రశంసించినాడు. కాళిదాసు నాటకమునకు ప్రసిద్ధి కెక్కువగల్గడము "గాడియ పాతమని కందుకూరి వారి శాకుంతల పీఠికలో వ్రాయబడినది—

పది పమైనన
"కాళిదాసస్యసర్వస్వ మభిజ్ఞాన శాకుంతలం
తత్రాపిచ చతుర్థోంకో యత్రయాతీకు కలా"

"మకరంద"

మిగిలినవాడు, దామోదరం, దానిని విడిచి పట్నంచేరాడని విన్నాను.

ఆరోజంతా రెస్టుతీసుకొని సాయంకాలం తీరికగా బైటకువచ్చి చూస్తే 'దేవిడి' కొంపలేదు! దానిస్థానంలో మరో ప్రొత్త కొంపలేచినట్లుగాయుంది. అదెవరిదో తెలుసుకుందామని అనుకున్నా పోలేదో—సన్నాయిమేళంతో యెవరో యిటువైపు వస్తూండటం చూచి కడాలున లేదా...కళ్ళు తిరిగేటట్టున్నాయి... తెరచినవారు తెరచినట్లుగానే యుండి... కళ్ళు రెప్పలు పడ్డంలేదు.... దామోదరంగారూ. వాడి పెళ్ళాం శాంతమ్మ ముసిముసినవ్వులతో మాయింటికి వచ్చారు... ఆ శాంతమ్మ యెంత మారిపోయింది! ఫట్టుబ్లౌజైన సంధర్మవరం సిల్కుచీర కట్టింది... వంటినిండా నగలు... దామోదరం 'బిన్నీ టీ-షాట్' 'సూట్'లోవున్నాడు... నేనేమీ నమ్మలేకపోయాను... వాడు పలుకరించేదేవరకూ నేనీప్రపంచంలోపడలేదు...

"ఎట్లుండి మనయింట్లో సత్యనారాయణ వ్రతం... పడుకొండలవాడికి దీపారాధన...మధ్యాహ్నాండిన్నరకు... రాత్రికి 'కూచిపూడి-మా' నాట్యం... తప్పకుండా రావాలోయ్" అని పక్కవాటిగ చెప్పేస్తుంటే—

"పరా దామోదరం... ఇదంతా" అని అటున్నాడోలేదో వాడు వెంటనే పోకట్టి

"నీ అనుమానం నాకు తెలుసులేరా! అదంతా ఒక పెద్దస్టోరీ...ఈగొడవంతా అయిపోనీ... తీరికగా రెప్తాలే... మరి వస్తాను...చాలాపనుంది" అని వెళ్ళిపోయాడు.

"తప్పక రావాలి అన్నయ్యగారు" అని శాంతమ్మకూడా చెప్పింది.

వాళ్ళిద్దరూ వెళ్ళంతర్వాత చూశా ఎదుటనున్నవాళ్ళ యింటివైపు. అయితే అది దామోదరంగాడి పాతకొంపే దాని జాతకంకూడా మారింది!

నేను ఆ యింటివైపు చూస్తూ కూర్చుంటే పదేళ్ళనాటి రోజులన్నీ సినీమా రీలులాగ నా మెదడులో తిరిగ నారంభించింది.

మా ఊళ్ళోవాళ్ళంతా దామోదరాన్ని దరిద్ర దామోదరం అనీ, నష్టజాతకుడు అనీ పిలుస్తూండేవాళ్ళు... అలా అనడానికి వాడి జీవితఘట్టాలే అందుకు కారణం.

దామోదరంతూమ్మీదపడ్డ మూన్నాళ్ళకే వాళ్ళ అమ్మ చచ్చిపోయింది... మరో నాలుగు నెలలకు నాన్న పోయాడు... 'నా' అనే వాళ్ళల్లో నాయనమ్మ తప్ప మరెవ్వరూలేరు... నా యనమ్మే వాణ్ణి పెంచి పెద్దవాణ్ణి చేసింది...

యెవ్వరైనా బైటకు బయలుదేరేటప్పుడు వాళ్ళకి దామోదరం యెదురువచ్చాడా! ఇంక వాళ్ళ పనే లేదు జరుగవు...పైగాభద్రంగాకూడారాలేరు... ఒకసారి వాడు సినీమాకని పట్నానికి బస్సులో వెళ్ళాడు... ఆ బస్సు పరిగెత్తితే. పట్నం సమీపించేసరికి దాని 'కమానకట్టు' ఫెళ్ళుమని విరిగింది... పాపం పీడూ పీడితో మిగతా ప్యాసెంజర్లూ కాళ్ళకు బుద్ధిచెప్పి పట్నం చేరుకున్నారు... ఆరోజునే ఊళ్ళో కరెంటు "ఆఫ్" మరి సినీమా సంగతి సున్న!

మరోసారి మద్రాసును డి విస్తూంటీ మెయిలు ఒంగోలు స్టేషనులో గూడ్సు బండితో ఢీకొని డెబ్బయిట్టైగా జీవాలు యమసదనకు పోయాయి. అదువల్లనే వీణ్ణిఅప్పులంతా నష్టజాతకుడనేవాళ్ళు..

వాడు బి. ఏ. చదువుచుండగానే వాళ్ళ నాయనమ్మ పీడికి పెళ్ళిచేసింది.. పెళ్ళిఅయింది... వచ్చిన లంధపులు యింకా వెళ్ళనేలేదు...వాళ్ళ నాయనమ్మ కన్నుమూసింది. దామోదరం చాలా తెలివైనవాడు. బి. ఏ. ఫస్టు

కథానిక

క్లాసులో ఫ్యాస యయ్యాడు... కాని ఉద్యోగమింకా దొరకలేదు... పోనీ యింటిలో కొంతభాగమైనా అద్దెకు యిస్తే రోజులు దొర్లవచ్చని ఒక బడి పంతులుకు అద్దెకు యిచ్చాడు. అతగాడికి గంపెడు పిల్లలు...ఈ ఇంట్లో కాలు పెట్టాడోలేదో యెవరికో ఒళ్ళకు జబ్బులొచ్చాయిరాలూవస్తూండేవి... ఆయన భార్యకు వాతంవచ్చి కాలు పడిపడిపోయింది... సర్పంచి పిల్లలకు ట్యూషన్‌కు ఒప్పుకోనందున ఆయన రోజూ పంతులును తిడ్తూండేవాడు... పంతులు అలజడి. అశాంతి యెక్కువయ్యాయి... ఇంతలో యెవరో దామోదరంజాతకాన్ని తెలియజేశారు. చడీ చప్పుడూ లేకుండా యింటిని ఖాళీ చేసి మరోయింటికి పోయాడు...పిల్లల ఆరోగ్యాలు కుదుటపడ్డాయి...సర్పంచి పిల్లలకు ట్యూషనూ కుదిరింది... పంతుల్ని ఫిర్యాదు ఆపరించుకోమన్నాడు...

ఆతర్వాత చాలా రోజుల వరకూ ఈ యింటిముఖం యెవ్వరూ చూడ లేదు...

కొన్నాళ్ళకు మాడ్రిడ్‌కో విలేజి లెవల్ వర్కరు వచ్చాడు...పేరు-బెంజమిన్...ఆకారణంవల్లఊళ్ళో యెవ్వరూ వాడికి అద్దెకు కొంపయివ్వలేదు... యేలాగో దామోదరం దగ్గరకు వచ్చాడు... మారుమాట లేకుండా పదిరూపాయల అద్దకు సగం యింటిని యిచ్చాడు... బెంజమిన్ హుషారోకిల్లా! ప్రక్కింటి పెదకాపు కూతురిపై కన్ను పడింది... వాళ్ళ పనిమనిషిద్వారా టపాకాయబారాలు 'స్టార్ట్'చేశాడు... అదికాస్తా పెదకాపుకు తెలిసింది... బెంజమిన్‌పై నిఘాపెట్టాడు... మన పక్షీంద్రడికి ప్రియురాలి ముఖం కనబడలేదు... అమాంతంగా ప్రేమావేశం వచ్చేసింది...ఒకనాటిరాత్రికోరామి యోగా అయిపోయి, పెదకాపు యింటికి పక్కగా నిద్రెనవేసి నెమ్మదిగా యింట్లోదిగుతూ భద్రంగా పెదకాపుగుప్పిట్లోపడ్డాడు... పెదకాపు తనివితీరా వాడి పీపును 'లెవల్' చేసి తలగొరిగి బైటకు తుడ్చివేశాడు...ఆరాత్రికి రాత్రే ఆ విలేజి లెవల్ వర్కరు మా విలేజినుండి వుడాయించాడు...అప్పటినుండీ దామోదరం యింట్లోకి యెవ్వరూ అద్దెకురాలేదు... ఒకవేళ రావాలన్నా పెదకాపు రానీయడు... పెదకాపు విడ్డకు తొందరగా పెళ్ళి అయిపోవాలని పేరు పేరు నా అన్నీ, దేవుళ్ళకూ మ్రొక్కేవాడు... పాపం ఆ అమ్మాయికి పెళ్ళికావడం లేదు...పీడికొంప ఖాళీగానే పడుంది... ఉద్యోగమూ దొరకలేదు...ఇంటి పన్ను బాకీపడింది... సర్పంచి వెంకటస్వామి ఇంటికబ్జులు పట్టుకు పోయాడు... పాపం! ప్రజలపైగల ప్రజల విశ్వాసం వల్ల దామోదరం తలుపులుతీసి యింట్లో అలాగే రోజులుగడుపుతూంటే చివరకు నట్టింటికి జాలివేసి ఇంటి తలుపు

(మిగతా 4వ పేజీలో)

ఆటోమేటిక్ యంత్రాలవల్ల ఉత్పన్నమయ్యే సమస్యలు

స్వయం ప్రవర్తక యంత్రాల ఉత్పత్తిని కొనసాగించడమనేది సాంకేతిక ప్రగతి తెచ్చిపెట్టే నిర్దయాత్మకమైన నూత్రాలలో ఒకటి. జాతీయ ఆర్థిక వ్యవస్థలోని వివిధ శాఖలలోనూ ఈ స్వయం ప్రవర్తక యంత్రాలు ఆయేటికాయేడు ఎక్కువగా చొరబడుతున్నాయి.

ఈ సమస్య కేవలం సాంకేతికమైనదీ ఆర్థికమైనదీ మాత్రమే కాదు. ఎక్కువ పాదార్థిక విలువలను సృష్టించడానికి సహాయ పడటం ద్వారా ఈ స్వయం ప్రవర్తక యంత్రాలు శ్రామిక ప్రజల ఆరోగ్యం మీద కూడా తమ ప్రభావాన్ని చూపుతాయి.

సోవియట్ యూనియన్‌లో సాధించబడే సాంకేతిక ప్రగతి అంతా శ్రామికుల పని చేసే పరిస్థితులను మెరుగుపరచడానికి, పని గంటలను తగ్గించడానికి, నడుములు విరిగే శరీరశ్రమను తొలగించడానికి, మాత్రమే ఉద్దేశించబడుతోంది. పెట్టుబడి దారీ ప్రభుత్వాలున్న దేశాలలో అలా కాదు. తమకు ఎక్కువ లాభాలు వస్తాయని కున్న వృద్ధే యజమానులు యీ స్వయం ప్రవర్తక యంత్రాలను ప్రవేశపెడతారు.

యుద్ధానంతరం అమెరికా, బ్రిటన్, జపాన్, పశ్చిమ జర్మనీ వగైరా అభివృద్ధి చేందిన పెట్టుబడి దారీ దేశాలలో స్వయం ప్రవర్తిక యంత్రాలను ప్రవేశపెట్టడం కాగా ఎక్కువ అవుతోందనేదే అందరికీ తెలిసిన విషయమే. పెట్టుబడి దారీ దేశాలలోని శాస్త్రజ్ఞులు, ఈ స్వయం ప్రవర్తక యంత్రాల వల్ల ప్రజల సంక్షేమం మెరుగవుతుందని రుజువు చేయడానికి ప్రయత్నిస్తారు. వాస్తవానికి పెట్టుబడిదారీ సమాజంలో అది శ్రామిక ప్రజలకు అంతులేని కష్టాలను తెచ్చిపెడుతుంది తప్ప కుదరదు. అధిక లాభాల పేరుతో పెట్టుబడిదార్లు యీస్వయం ప్రవర్తక యంత్రాలను తెచ్చి నెలకొల్పుతారు. దాని మూలంగా కార్మికులు అమిత ప్రయాసకులోను కావలసి వస్తుంది. వారి ఆరోగ్యాలు నాశనమవుతాయి.

మానవ యంత్రాలు

అమెరికాలోని ఫోర్డ్ మోటారు పరిశ్రమలో యంత్ర భాగాలను ఒక దాని తరువాత ఒకటిగా తెచ్చి అందిచ్చే ఆటోమేటిక్ లైనులను ఏర్పాటు చేసిన ఫలితంగా వాటిని ఉపయోగించే కార్మికులు యంత్రాల మాదిరిగా పని చేయవలసి వస్తోంది. ఒక్కొక్క కార్మికుడు గంటకు 2500 పనులు చేయవలసి రావడం వల్ల ప్రమాదాలు ఎక్కువ అవుతున్నాయి.

మనిషి శారీరక శ్రమ శక్తికి వుండే పరిమితులను నిర్లక్ష్యం చేస్తున్నందు వల్ల అతనిని తొందర పడుతూవుండటం వల్ల బ్రిటన్ ఇటలీ, పశ్చిమ జర్మనీ, ఫ్రాన్సు దేశాలలోని పారిశ్రామిక సంస్థలలో నాలుగేళ్లలో 1 కోటి 70 లక్షల మందికి తీవ్ర ప్రమాదాలు సంభవించాయి.

పెట్టుబడిదారీ సమాజంలో యీ స్వయం ప్రవర్తకయంత్రాలమూలంగా మరో ప్రమాదం కూడా వుంది. అనేక మంది కార్మికులు నిరుద్యోగులవుతారు. చికాగో విశ్వవిద్యాలయం సేకరించిన లెక్కల ప్రకారం, వివిధ ఫ్యాక్టరీలలో యీ స్వయం ప్రవర్తక యంత్రాలను నెలకొల్పడం మూలంగా సగటున 64 శాతం కార్మికులు పని నుండి తొలగింపబడ్డారు. పదేళ్ల క్రితం అమెరికాలో 29 లక్షల మంది నిరుద్యోగులుండేవారు. నేడు వారి సంఖ్య [illegible] లక్షలకు పెరిగింది. అమెరికన్ ఆర్థిక పత్రికల అంచనాల ప్రకారం మరో కొద్ది సంవత్సరాలలో అమెరికాలో దాదాపు 1 కోటి మంది నిరుద్యోగులుంటారు.

కాని, ఈ ఆపదకు మూల కారణ స్వయం ప్రవర్తక యంత్రం కాదు పెట్టుబడి దారీ పద్ధతియే అందుకు కారణం. మార్క్స్ చెప్పినట్టు, మానవునికి శ్రమను తగ్గించి ఎక్కువ ఉపయోగకరంగా వుండే అద్భుతమైన శక్తి గల యంత్రాలు పెట్టుబడిదారీ పద్ధతి క్రింద మనిషికి ఎక్కువ శ్రమను, దారిద్ర్యాన్ని కల్పిస్తున్నాయి.

ఒక కార్మిక ప్రభుత్వపు లక్ష్యం అది కాదనేది మాత్రం స్పష్టం. ఈ విషయంలో సోవియట్ యూనియనే ఉదాహరణ అక్కడ వేలకొలది యంత్రాలూ వేల కొలది ఆటోమేటిక్ పట్టాయిలైన్లు ఉత్పత్తి రంగంలో పని చేస్తున్నాయి. 1950 లో వాటిని నెలకొల్పడం కోసం 11 కోట్ల 60 లక్షల రూబుల్సు వెచ్చించబడగా 1965 లో 207 కోట్ల 80 లక్షల రూబుల్సు వెచ్చించబడ్డాయి. అంటే 17.5 రెట్లు ఎక్కువ ధనం వాటికోసం వెచ్చింపబడిందన్న మాట. సోవియట్ యూనియన్‌లో నిరుద్యోగమనేది ఎక్కడాలేదు. ఎందుచేతనంటే, ఒక పథకం ప్రకారం కార్మికులు ఒక పారిశ్రామిక సంస్థనుంచి మరొక సంస్థలోకి తీసుకొనబడుతూవుంటారు. స్వయం ప్రవర్తక యంత్రాలను నెలకొల్పడం మూలంగా జాతీయ ఆదాయం పెరుగుతుంది. అలా పెరిగే ఆదాయమంతా ప్రజావసరాలను తీర్చడానికి వినియోగింపబడుతుంది. అంతేగాక. కార్మికులకు శారీరక శ్రమతగ్గించాలని, ఫ్యాక్టరీలలో పని పరిస్థితులను, ఆరోగ్య పరిస్థితులను మెరుగు పర్చాలనికూడాఆదేశించడంది. కార్మికుల ఆరోగ్యాలను మెరుగు పర్చడానికి వారిలో సర్వతోముఖ వికాసం కలిగించడానికి అది చాలాముఖ్యం. స్వయం

(మిగతా 6వ పేజీలో)

నిమిషాలే పరమావధి యైనప్పుడు







జీవితపు వెలుగునీడలు

(8వ పేజీ తరువాయి)

వులు తిరిగి వింటేవాడు.

ఇటువంటి జాతక కథలు చెప్పాలంటే ఆరో పెద్ద పురాణం అవుతుంది...ఇదీ, దామోదరం జీవితం!

ఆరోజు శనివారం...నిర్ణీత ముహూర్తానికే సత్యనారాయణవ్రతం వగైరాలు నిర్విఘ్నంగా, నిండుగా పూర్తి అయ్యాయి... కూని పూడి రమా నృత్యంతోనారంభమ్యంగా ఉంది...అంతా నెలాఖరు అన్నాడు...ఆదివారం నాడు అతిథులంతా వెళ్ళిపోయారు...దామోదరం సోమవారం వెళ్ళాడని తెలిసింది... వాణ్ణి గూర్చి తలుసుకోవాలని ఉబలాటం ఎక్కువైంది...

మధ్యాహ్నం పూడింటికి వెళ్ళాను... వాడు తీరికగా కూర్చొని శాంతమ్మతో కబుర్లు చెప్తున్నాడు...నన్ను చూసి వాళ్ళిద్దరూ సగౌరవంగా, సాదరంగా ఆహ్వానించారు...శాంతమ్మ ముందుగా 'కిసాస్' గ్రహ అంటించింది. "అంతా బాగున్నారా అన్నయ్యగారూ" అటూ...ఇంత ఐశ్వర్యం వచ్చినా శాంతమ్మలో రవ్వంతైనా అతిశయం, గర్వం కనపించలేదు...అదే వినయం, అదే గౌరవమన్నన మర్యాదలు!!

"అయితేమరినాకధేంటూవెమిత్రా" అని వాడి స్వీయ చరిత్రాలు వారి వింటూ మొదలు పెట్టాను...

"బ్రదర్ మన అదృష్టం, జాతక ఫలం మీ అందరికీ తెలిసినదేకదా?... ఇక్కడ రోజులు గడవటంలేదు... పట్నంపోతే యేదైనా ఉద్యోగం కొరకవచ్చునే ఆశతో రాజమండ్రికి పోయాను. మా పాత లెక్చరరు గారు, ఐ. ఎ. యస్. ప్యాసై రాజమండ్రి సబ్ కలెక్టరుగా వచ్చారని సామిత్రుడు కేశన్న చెప్పాడు...కాలేజిలో ఆ ఆల్లో చేరాక వారికి చాలా అభిమానం... మర్యాదగా యుంటుందని వారిని చూడ్డానికి ఇంటికి వెళ్లాను. నన్ను చూచి కౌగలించుకొని లోనికి తీసుకువెళ్ళి నా క్షేమ సమాచారాలు తెలుసుకున్నారు... నాదుస్థితికి విచారించి "నీవు రేపు నన్ను కలవకోపోయి నీకోవర్క్ కాయిప్పిస్తాను"అన్నారు... నాకు ఆశ్చర్యమేసింది మర్నాడువారిని కలవికున్నాను. నాముందిక అప్లికేషన్ తీసుకున్నారు.నన్ను తాలూకాఆఫీసులో గుమాస్తాగా నియమిస్తూ వారే ఆర్డరు యిచ్చారు. నా ఆనందానికి అవధులే లేవు... వెంటనే లేచి వారి పాదాలను స్పృశించాను... నా కన్నీటి బిందువులతో వారి పాదాలు తడిచాయి... వారి నుండి సెలవు తీసుకున్నాను. ఆరోజే తాలూకా ఆఫీసులో జాయిను అయ్యాను... సబ్ కలెక్టరుగారియిష్టడనని నన్ను తాసిల్దార్ చాలా బాగా ఆదరించే వారు... అందువల్ల మిగతా గుమాస్తాలూ గౌరవించేవారు. తాసిల్దార్ పై లంచగొండి దేరం మోపుతూ బోర్డునుండి చార్జిమెమో వచ్చిందానికి వేసేసంజాయిషీ వ్రాసియిచ్చాను...మరి దాని ప్రభావమోలేక వారిఅదృష్టమో అతడిపై తదుపరి చర్యలు ఉపసంహరించుకున్నారు. నాటినుండి వారికి నాపై గౌరవం ఎక్కువయింది. నన్ను రికార్డురూమ్‌నుండి సివిల్ సప్లయిస్‌కు మార్చారు: నాకేదైనా గిట్టుతుందని... నేను అందులోజాయిను అయినరోజే "సిమెంటు డి-కంట్రోలు" ఆర్డర్లు వచ్చాయి...నన్ను పురలరికార్డు రూమ్‌కే మార్చారు...ఇందులో పదిశాతం తగ్గింపు క్రింద నన్ను ఊడబెరిశారు...ఏదో ఆనందంగా ఒక ఆరునెలలైనా ఉపాధిదొరికింది...అక్కడికే నాకు సంతృప్తి! కాని నా జీవనం యెలాగ? తుక్కికి ఉద్యోగం కావాలి... నేను ఉద్యోగంలోయుండే రోజుల్లో రామయ్యగారితో పరిచయమేర్పడింది వారు అకలకు అధికారి...నాకు తాసిల్దార్, సబ్‌కలెక్టరు వద్దనున్న పరిచయం తెలుసుకొని వారి స్వంత విషయాలలో నా సహాయాన్ని అభ్యర్థించారు...నేడు వారి నుండి ఒక్క పైసా అయినా తీసుకోకుండా చాలా రకాలుగా సహాయం చేశాను. వారికి బియ్యం వ్యాపారం లైసెన్సు యిప్పించాను. వారిచే అంగడి పెట్టించి వాటి లేఖా చారాలూ వగైరా నేనే చూచే వాణ్ణి. ఒక్కోసారి వారి గొడవులకు రాత్రిళ్ళు కాపలా కూడా కాశాను. వారు నాతో మాట్లాడే తీరును బట్టి నాపై వారికి చాలా దయా అభిమానమూ ఉందనుకున్నాను.. అప్పుడప్పుడు "నీవేదయినా వ్యాపారం చేయవోయి...నీవు ఉద్యోగాలకు పనికిరావు... నీ తెలివి తేటలు వ్యాపారానికైతే బాగా పనికి వస్తాయి" అని అంటే"వ్యాపారానికి డబ్బుకావాలి... అది ఉంటే యింత దూరం రాసుకరండి" అని నేనంటే

"ఛీ... నీవు అడిగితే ఆ మాత్రం నేను సాయం చేయనా" అని ప్రోత్సాహకరంగా మాట్లాడే వారు... అప్పుడు వారి సలహా గుర్తుకువచ్చి వారిని సహాయం చేయమని అభ్యర్థించాను. నేను చేయలేనే వ్యాపారాన్ని గూర్చి వివరంగా వివరించాను...బాగు నచ్చినగవుతో, అర్థ నిమీలిత నేత్రాలతో ఓపికగా. శాంతంగా విని-"చూడు దామోదరం... నీవైనే చాలామంచి వాడివే! నీ తెలివితేటలంటాడవు ... యోగ్యుడవు... అంత వరకూ నీపై విశ్వాసం లేకపోతేను... ఐతే, నీకు యిక్కడ ఆఫీసు పాస్టులు లేవు ...ఉద్యోగాలు కూడా లేవు... చూస్తూ చూస్తూ లేనిలేకుండా ఇంతడబ్బు నీకు యెలా అప్పు యివ్వగలను? ఖర్చు కాలి నీ వ్యాపారానికి నష్టంవస్తే నా డబ్బు గతం కావాలి?" అని ప్రశ్నించారు...వారి కసుమిష్ట కలిగింది...నా నిజస్థితి అర్థమయింది ... నాకు నవ్వు వచ్చింది... వారికి నమస్కరించి సెలవు పుచ్చుకున్నాను.

నా పరిస్థితి యేమి జాగుచేయలేదు. భవిష్యత్ అగమ్యగోచరమయింది. పైగా శాంతమ్మ మాటలోపలి రోజులు జాగుచేయవద్దు... యెంచేత నాకు తట్టింది. శాంతమ్మగారి అనుమతి నడిగి...తనని అడిగి రాత్రికి రాత్రి రాజమండ్రి వదిలివేశాను. నేను పైదరాబాదుకు కట్టుబట్టలతో వెళ్ళిపోయాను...నా బాల్యమిత్రుడు ప్రసాద్ రూమ్‌లో చేరాను...నాకథంతా విని "తమ్ముడూ నీకుఉద్యోగమో, ఉపాధో దొరికేవరకూ యిక్కడే ఉండొచ్చు... నీవేమీ బిడియపడొద్దు...ఉన్నంతలోనే యిద్దరమూ పంచుకొని వాయిగానాళంగడపుదాం"... అని ధైర్యం కలిగించాడు... వీదవాడ్డ నా వీడి హృదయం యెంత విశాలమైనది! వాడు రెవిన్యూ శాఖలో పనిచేస్తున్నాడు...వాడి ద్వారా హాస్టల్‌లోని గుమాస్తాలూ, సూపరింటెండెంటు చేస్తమయ్యారు...బోర్డు డి ప్యూటీ సెక్రటరీగారి అబ్బాయికి ట్యూషనిస్తే నన్ను యేర్పాటుచేశాడు. బోర్డులు రాష్ట్రం నాలుగు మూలలనుండీ అనేక మంది పార్టీలూ అర్జీదార్లూ వస్తూంటారు... ఒక ఆలోచన నామెదడులో మెరసింది... వాళ్ళకూ ఉద్యోగస్థులకూమధ్య నేను 'లైజాన్' ఆఫీసరుగా వ్యవహరిస్తే! ప్రసాద్ యిందుకు బాగన్నాడు... ఆ వచ్చిన పార్టీలను కలసికొని వాళ్ళ కోర్కెలు తెలుసుకొని, అందుకు సంబంధించిన ఆఫీసు వాళ్ళతో, రాయబారాలు నడిపి పేరాలు కుదిర్చి, పనులు నెరవేర్చే వాణ్ణి, దాని వల్ల మనకూ కాస్తగిట్టేది ఈ విధంగా మూన్నెల్లు గడచే సరికే మనకు పరవాలేదనిపించింది... రెవిన్యూ బోర్డు ఎనటి సందర్భంలో స్వంతంగా ఒక రూమ్ తీసుకున్నాను... ఒక పాత టైపు రైటర్ సంపాదించాను...రాసుకోవాల్సిన సమస్తపార్టీలు ఎక్కువయ్యారు... ఇప్పుడు సెక్రటేరియట్ పనులు కూడా వస్తున్నాయి... సాయంకాలం అన్నిఆఫీసు ఉద్యోగులూ మనరూమ్‌చేరేవారు ... వాళ్ళ పనులు కూడా చేస్తూండేవాణ్ణి... మరికొందరు నెలాఖరి రోజుల్లో మనదగ్గరకు అప్పులకు వచ్చేవాళ్ళు...

రాజమండ్రిలో చేసిన పాపకాలన్నీ తీర్చి వేశాను...శాంతకు వారం వారం డబ్బు టానిక్కులూ పీరలూ పంపిస్తూండేవాణ్ణి ... నేనూ మంచి బట్టలు కుట్టించుకున్నాను...

ఒకరోజున, సాయంకాలం ఆఫీస్ సర్కిల్‌లో నాచిన్నవాటి స్నేహితుడు గిరీశం కనిపించాడు... మేం కలసి అప్పటికి ఒక దశాబ్దం దాటిందనుకుంటాను ...నన్ను జాగ్రాగానే గుర్తుపట్టాడు...

"ఇక్కడేం చేస్తున్నావురా?" అని అడగ్గానే మన చరిత్రంతా చెప్పేశాను ...వాడికి మన జాతక చరిత్ర చిన్నప్పటి నుండి తెలుసు! నవ్వుతుంటూవిని-

"ఇదంతా బాగానే ఉంది కానీ, నీకుమాంచి ఉపాధి చూపెడ్తాను... వస్తావా?"

"ఇంకేందుకురా? ఈ వ్యాపకం బాగానేయుంది"

"ఈ వ్యాపారం యిలాగే ఉండనివ్వు...దీనితోడు మరోపైడ్ బిజినెస్"

"అదేమిటి?"

"నీకిప్పుడేమీ చెప్పను... రాత్రికి నీ రూమ్‌కు వస్తాను...మంచి బట్టలు వేసుకో...బాగోరా...అంతే" అని చక్కాపోయాడు...అంతు దొరకని ఆలోచనతో నేను రూమ్‌కుపోయి వాడి కోసం యెదురుచూస్తూ కూర్చున్నాను. సరిగ్గా తొమ్మిది గంటలకు వచ్చాడు... ఒక టాక్సీతీసుకొని నిజాంబాద్ వెళ్ళాము...ఒక పెద్ద మేడలోనికి వెళ్ళాం...అదొక పెద్ద పేకాట క్లబ్బు. అంతా మూడు ముక్కలాట...ఫ్లాష్ ఆడుతున్నారు. అక్కడి మిత్రులకు నన్ను పరిచయం చేశాడు. నన్ను ఒక టేబిల్ దగ్గరకు తీసుకుపోతూ "ఒరేయ్...నేను 'ఫ్లాష్' టేబిల్ దగ్గర కూచుంటాను...నీవు నా యెదటి ఆగగాడివద్ద కూర్చో... అంతే నేను గెలిచి నా నీకు చేరు యిస్తాను... అదే నీపార్ట్ టైమ్ జాబ్. తెలిసిందా" నాకు నిజంగానే నవ్వు వచ్చింది... అలాగే చేశాను ఆ రోజు ఆట అంతా గిరీ శానిదే! ఒక్కగంటలోనే రెండు వేలు వచ్చాయి... నావాటాగా రెండు వందలు యిచ్చాడు అప్పటి నుండే ప్రతిరోజూ యిద్దరమూ కలసి యేదో క్లబ్బుకు పోతూండే వాళ్ళం... నేను యెవరి దగ్గర నిలబడితే వాడు మసి! గిరీశం సంపాదనా బాగా పెరిగింది... నా పెర్సంటేజి నాలుగగాణాలకు పెరిగింది...రెండు నెలల్లోనే నాకు మూడు వేలకు పైగా దక్కింది... శాంతప్రసన్నురాలిది... 'రవి' పుట్టాడు. రవి బారసాల చాలా వైభవంగా జరిపించాను... ఇంతే పనజాతకం అందరూ ఆశ్చర్యపోయింది. వయసుగా రెండు పొస్టులు మించి యేక్లబ్బులూ వెళ్ళలేదు... దేహంపై గల అభిమానమే అందుకు కారణం!

ఒక రోజున క్లబ్బు నుండి వచ్చి భోజనం చేసి ప్రక్కన పడుకుని కబుర్లు చెప్తూ... నా వాళ్ళతో లేదో ఎవరో తలుపుబాదినట్టయి విసుగ్గాలేచి తెరిచాడు. గిరీశం మరో అసామీకలిసి వచ్చారు.

"ఏరా! యింతరాత్రి వచ్చావు" అని వాళ్ళని పలుకరించాను.

"రేయన నాపెళ్ళాందు ... మదాగోష్ఠి యజమానీ...చాలామంచివాడు... వాడిమీదు ఉపకారంచేసి వాడి బతుకు నిలబెట్టాలి" అని రేమిడీ చెప్పేస్తుంటే నేను మీ ఆర్థం కాలేదన్నట్టు చూశాను. అదిగ్రహించిన అయ్యరు

"మనహోటలును ఎటు ప్రక్కన పెట్టాలి వస్తుంది...మనకేలాంటి పడి పోయాయి...కలాగుతుంటే మరొక ఒక నెలలో దివాళా"అని టూకీగాచెప్పాడు ఆపైన నాకర్తవ్యాన్ని బోధిస్తూ

"మీగూర్చి గిరీశంగారు చెప్పారు... మీరు ఆహోటలులో మకాం పెట్టాలి... మీసాపాటూ అంతా అక్కడే! దుడ్డు నేనే యిస్తాను...నెలలోగా ఆహోటలు మూసవడితే మీకుమంచిజీతంయిస్తాను" అని సూటిగా తెలిపాడు...

"ఇసాం యేం ఇస్తావ్"

"యేదో తమరే శలవియ్యాలి... నేనూ బీదవాణ్ణి"

"అయిదువేలు" అన్నా ... మన గిరాకే ఎక్కువగా యుందిగా

"వాడు ఆముదంముఖంపెట్టి గిరీశం వైపు చూచాడు...గిరీశం మూడున్నరకుకుదిర్చాడు ...నేనూఒప్పుకున్నాను బయానాకూడా యిచ్చాడు...మర్నాటి ఉదయమే ఆక్రొత్తహోటలుద్వారకలో ప్రవేశించాను...హోటలు బాలాపెద్దది ...చాలా అదునాతనంగా యుంది కూడా...మలవసతి సౌకర్యాలుగల రూమ్‌లు ముప్పయి యున్నాయి... రూమ్ నెం. 7లోచేరి మూడువారాలు దాటింది...సూర్యేమీలేదు...అయ్యర్ ముఖంలో రోజుకోరంగు కనబడ్తుంది.. నాకుమాత్రం ఆత్మవిశ్వాసం బలంగానే యుంది.

ఒకనాటిరాత్రి రెండుగంటలవరకూ మతంక్లబ్‌లో గిరీశంతో కాలంగడిపాను సంపాదన కొంచెం డల్ అయింది... నాకు ఇరవై అయిదు రూపాయలే పెర్సంటేజిగా వచ్చింది ... గిరీశాన్ని వాడింటిదగ్గర విడిచి ఊరూరోమని కాళ్ళీడ్చుకుంటూ కోడికూసేవేళకు ద్వారకనుచేరేసరికి నావళ్లు ఝుల్లుమనింది... గుండె గుబేలుమంది ... హోటలులో అడుగుపెడ్తుండగా పోలీసులు నన్ను అటకాయించారు ... నేను గతుక్కుపోయి, నిర్ఘాంతపోయాను..ద్వారకను పోలీసులు చుట్టుముట్టి లాడ్జింగురూములన్నీ గాలిస్తున్నారు ... ప్రొవిజనల్ తోసహా మరికొందరిని అరెస్టుచేసి వ్యాన్‌లో తోలుకుపోయారు...నేనూ ఒక లాడ్జర్‌నని చెప్పగా, పోలీసులు నా పడవనెంబరుగదిని తెరపించి అంతా శోధించారు...విశేషమేమిటిని వాళ్ళనే విచారించగా, క్రితం రాత్రి రూమ్ నెం. 21లో దారుణహత్య జరిగిందనీ; అహత్యకూ హోటల్ యజమానికీ సంబంధమున్నట్లుగా కొన్ని ఆధారాలు దొరికాయనీ, అతడియింటిని 'సెర్చ్' చేస్తే కొన్ని దొంగనోట్లుకూడా దొరికాయనీ పోలీసులు చెప్పారు...పోలీసులు నన్ను వెంటనే హోటలుకు ఖాళీ చేయమన్నారు...ద్వారకను మూసివేసి సీలువేశారు...నాకళ్ళల్లోనుండి రెండు బొట్లువచ్చాయి...అని ఆనందబాష్పాలని యెవరికి తెలుసు...

మద్రాసుహోటలుకు పోయినగిరాకీ మరల వచ్చేసింది...అయ్యరు మాట తప్పలేదు...పైగాఅయిదువేలూయిచ్చేశాడు...కాని, నేనెప్పుడైనా కాఫీకని ఆహోటలుకువెళ్ళితే, నన్నుచూచిగ అయ్యరు చటుక్కునలేచి, నాకేబులో అయిదురూపాయలైనా క్రిక్కి మరో హోటలుకు పొమ్మనిప్రేల్లాడుతాడు... నాకు అలివేసేది...పూర్ అయ్యరీ అనుకొని అతడి కోర్కెను మన్నించేవాణ్ణి."

శాంతమ్మ కాఫీ ఫలహారాలు తెచ్చింది...కాఫీగా ముగించాను...రవి నిద్రనుండి లేచాడు ... దామోదరం పాడతో కాస్సేపు ముచ్చటలాడి స్వీయ రథాలాపన కొనసాగించాడు...

"ఎలక్షన్లువచ్చాయి...అన్ని పార్టీల తరపున ప్రచారాలు జోరు జోరుగా సాగిపోతున్నాయి...గోడలూ, రోడ్లూ ఎన్నికల గుర్తులతో, నినాదాల వ్రాతలతో ఖరాబైపోయాయి...ప్రచారాల ఆర్భాటాలు ఇంతా అంతా కాదు... నా వ్యాపకం సాదే...నా పార్టీలతోనే నాకు సరిపోతుంది...నా ఆఫీసుకూడా పెరిగింది. ఒక తెనుగు లైపురైటరును కొన్నాను...ఒక స్టెనోగ్రాఫర్‌ను చేసుకున్నాను...చేతినిండా ఊపిరిసలుపని పని...ఆఫీసుప్రక్కనే ఒకఇల్లు అద్దెకు తీసుకున్నాను...శాంతను, రవిని తీసుకు వచ్చాను...అల్లా రోజులు గడిచిపోతూంటే ఒకరోజు ఉదయమే పదోకాడు వచ్చి ఇంటిముందు ఆగినట్లయింది... శాంత నన్ను నిద్రనుండి లేపింది...కళ్లు నలుపుకుంటూ తలుపుతెరిచి చూస్తే, ఇంకేముంది? మద్రాసు అయ్యరూ, మరో ఖద్దరు గుడ్డల ఆసామీ కారులోనుండి దిగుతున్నారు...వాళ్ళను లోనికిరమ్మనమని, నేను ముఖం కడుక్కొని కాఫీ పుచ్చుకొని, విశేషమేమిటని అయ్యరను అడిగా...

"మీరు పాపమేట వెంకయ్యగారు... శానా దొడ్డ వ్రాయిదు...శాసంక్షేమ్ పైదయ్యాలదిబ్బకు కాంట్రాక్టు టిక్కెట్టు వచ్చింది...గ్రేగోలుపాడు చౌదరిగారు కూడా స్వతంత్రపార్టీ టికెట్టుపై పోటీ చేస్తున్నారు...ఆయన కండిడేట్లు, పలుకుబడి శానీ...దండిగా అప్పుచేస్తున్నాడు అదియాక్కే మన వెంకయ్య గెలవడనే భయంపేసి అర్కుడుకు తీసుకు చక్కా వచ్చాను" అని మూడు ముక్కల్లో తేల్చివేశాడు...

"అందుకు నేనేం చేయాలి?"

"అద్యో...శానా చేయాలి...తమ సంగతి అంతా చెప్పేశాను..." మీరు చౌదరితరపున పనిచేయాలి...అంతే"

"చేస్తాను...చేస్తే?"

"నౌకరీ గెలిస్తే"

"గెలిస్తే...ఎంత?"

"పే అయిదువేలు యిస్తాం"

"అబ్బే అంత చాలాచిన్నది"

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగా తలలూపుతూ యిద్దరూ వెళ్ళిపోయారు. సాయంకాలం మాటతప్పకుండా వెంకయ్య అయిదువేలూపట్టుకు వచ్చాడు... "నేను తీసుకుంటూ" రేపటి నుండే చౌదరి తరపున ప్రచారంప్రారంభం" అన్నాను. "అంతా తమ దయ" అని చౌదరీ వెళ్ళిపోయాడు.

మిగతా పనులన్నీ కట్టిబెట్టి చౌదరి తరపున ప్రచారం మొదలుపెట్టాను... నిద్రాహారాలు లేకుండా రేయింబవళ్లు నిర్విశ్రాంతంగా ప్రచారం చేస్తున్నాను.. ఆయన పిలవకనే నా అంతట నేను చౌదరీతరపున ప్రచారం చేయడం, చౌదరికి చాలా ఆనందాశ్చర్యాలను కలిగించక పోలేదు...నన్ను ఆఫీసులోనే సమక్షం పెట్టమని ప్రతిమలాడి బలవంతం చేశాడు...నేనూ కాదనలేకపోయాను...నాకు అన్ని వసతిసౌకర్యాలనూ కలుగజేశాడు...రెండు రోజుల కొకసారికూడా ఇంటికి వెళ్ళలేకపోయాను!ప్రచారంతారాస్థాయినందుకుంది...నాకృషిపై చౌదరికి సంతృప్తి విశ్వాసం కలిగింది! నాను తప్పక నెగ్గుతానే ధీమాకూడా కలిగింది!

ఎలక్షన్లు వచ్చాయి... పోలింగు ముమ్మరంగానే జరిగింది...ఓట్లులెక్కింపు మొదలయింది...సాయంకాలం వరకూ చౌదరిదే పైచేయిగా యుంది...కాని అకస్మాత్తుగా ఆఖరి ఆరు పల్లెలలో మా వెంకయ్యకు ఓట్లు బాగావచ్చాయి. అందుకు రెండువందల వోట్ల మెజారిటీతో వెంకయ్య గెలిచాడు! చౌదరి ఓడిపోయినా ఆ మాత్రం వోట్లయినా తనకు వచ్చినందుకు ఒక రకంగా సంతోషించాడు ... అందుకు కారణం నన్ను అభినందించి ఎన్నికల్లో పాడినతీపును నాకు ప్రెజంటుచేశాడు పాపం చౌదరీ! అనుకొని ఇంటికి ఆనందంగా చేరుకున్నాను...నా వెనుకనే అయ్యరూ వచ్చి మిగతాసొమ్ము యిచ్చి నేను కృతజ్ఞత తెలిపాడు...నేను ఆ డబ్బుతో రాజమండ్రిలో శాంతకోసం ఇల్లు కొన్నాను" అని ముగించి, "ఇదంతా శాంత అదృష్టం అన్నాడు"

"కాదు...రవి అదృష్టం"అని శాంత అంటుంది.

"అదేదీ కాదురా! నీవు అదృష్ట పుట్టజాతకుడవు" అని నేనసేసరికి వాళ్ళంతా కడుపు చెక్కలయ్యేట్లు నవ్వుతున్నారు.

నారీహృదయం

"అమ్మాయి, శారదా నీకేదో టెలిగ్రాం వచ్చిందమ్మా..." అంటూ రేడియోగ్రాం ముందు కూర్చొని 'గైడ్'లోని సొంగ్సువింటున్న కూతురి వద్దకు వచ్చి టెలిగ్రాం అందిచ్చారు మాధవయ్యగారు.

తండ్రి చేతులోని టెలిగ్రాం తీసుకొని, కవరుచించి ఆత్రంగా చదివింది శారద.

"ఫ్లాట్టు టై నెట్టు ట్రైస్...రాజు" టెలిగ్రాం తండ్రిచేతి కందిచ్చి, నిస్తత్తువగా వెనక్కు వాలింది కుర్చీలో శారద.

"అల్లుడి దగ్గర్నుంచి లాసుంది టెలిగ్రాం. పండక్కని తరంటటాచే నిన్ను పంపించి. పండగ ఇంకా రెండు రోజులుండనగానే ఏమిటమ్మా ఈ టెలిగ్రాం...?"

"నాకు అదే అర్థమయంగా ఉందిరా నాన్న..."

కవరుమీద అడ్రసు చూచింది. నిశ్చయంగా ఆ టెలిగ్రాం తనకే...తను పంగడరోజు ఉదయం వస్తానని చేతిలో చేయిసేసి చెప్పి, స్టేషనుదాకావచ్చి తనకు 'నాకు సెంచాఫీ ఇచ్చిన రాజేనా ఈ టెలిగ్రాం ఇచ్చింది...!? ఏమిటో ఈ మగవాళ్ళు వాళ్ళమన స్తత్వాలు...

"అమ్మా, శారదా, నీకు అల్లుడికి మనస్పర్థ లేమిరాలేదు కదా?..."

"ఛ...ఛ...అటువంటి దేం లేదు నాన్న...వారంతట వారే నన్ను పంపించి తమ పండగరోజు ఉదయం వస్తానని కూడా మాటిచ్చారు కూడా...

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగా తలలూపుతూ యిద్దరూ వెళ్ళిపోయారు. సాయంకాలం మాటతప్పకుండా వెంకయ్య అయిదువేలూపట్టుకు వచ్చాడు... "నేను తీసుకుంటూ" రేపటి నుండే చౌదరి తరపున ప్రచారంప్రారంభం" అన్నాను. "అంతా తమ దయ" అని చౌదరీ వెళ్ళిపోయాడు.

మిగతా పనులన్నీ కట్టిబెట్టి చౌదరి తరపున ప్రచారం మొదలుపెట్టాను... నిద్రాహారాలు లేకుండా రేయింబవళ్లు నిర్విశ్రాంతంగా ప్రచారం చేస్తున్నాను.. ఆయన పిలవకనే నా అంతట నేను చౌదరీతరపున ప్రచారం చేయడం, చౌదరికి చాలా ఆనందాశ్చర్యాలను కలిగించక పోలేదు...నన్ను ఆఫీసులోనే సమక్షం పెట్టమని ప్రతిమలాడి బలవంతం చేశాడు...నేనూ కాదనలేకపోయాను...నాకు అన్ని వసతిసౌకర్యాలనూ కలుగజేశాడు...రెండు రోజుల కొకసారికూడా ఇంటికి వెళ్ళలేకపోయాను!ప్రచారంతారాస్థాయినందుకుంది...నాకృషిపై చౌదరికి సంతృప్తి విశ్వాసం కలిగింది! నాను తప్పక నెగ్గుతానే ధీమాకూడా కలిగింది!

ఎలక్షన్లు వచ్చాయి... పోలింగు ముమ్మరంగానే జరిగింది...ఓట్లులెక్కింపు మొదలయింది...సాయంకాలం వరకూ చౌదరిదే పైచేయిగా యుంది...కాని అకస్మాత్తుగా ఆఖరి ఆరు పల్లెలలో మా వెంకయ్యకు ఓట్లు బాగావచ్చాయి. అందుకు రెండువందల వోట్ల మెజారిటీతో వెంకయ్య గెలిచాడు! చౌదరి ఓడిపోయినా ఆ మాత్రం వోట్లయినా తనకు వచ్చినందుకు ఒకరకంగా సంతోషించాడు ... అందుకు కారణం నన్ను అభినందించి ఎన్నికల్లో పాడినతీపును నాకు ప్రెజంటుచేశాడు పాపం చౌదరీ! అనుకొని ఇంటికి ఆనందంగా చేరుకున్నాను...నా వెనుకనే అయ్యరూ వచ్చి మిగతాసొమ్ము యిచ్చి నేను కృతజ్ఞత తెలిపాడు...నేను ఆ డబ్బుతో రాజమండ్రిలో శాంతకోసం ఇల్లు కొన్నాను" అని ముగించి, "ఇదంతా శాంత అదృష్టం అన్నాడు"

"కాదు...రవి అదృష్టం"అని శాంత అంటుంది.

"అదేదీ కాదురా! నీవు అదృష్ట పుట్టజాతకుడవు" అని నేనసేసరికి వాళ్ళంతా కడుపు చెక్కలయ్యేట్లు నవ్వుతున్నారు.

ఏ. లీల

లుందనగానే ఏమిటమ్మా ఈ టెలిగ్రాం...?"

"నాకు అదే అర్థమయంగా ఉందిరా నాన్న..."

కవరుమీద అడ్రసు చూచింది. నిశ్చయంగా ఆ టెలిగ్రాం తనకే...తను పంగడరోజు ఉదయం వస్తానని చేతిలో చేయిసేసి చెప్పి, స్టేషనుదాకావచ్చి తనకు 'నాకు సెంచాఫీ ఇచ్చిన రాజేనా ఈ టెలిగ్రాం ఇచ్చింది...!? ఏమిటో ఈ మగవాళ్ళు వాళ్ళమన స్తత్వాలు...

"అమ్మా, శారదా, నీకు అల్లుడికి మనస్పర్థ లేమిరాలేదు కదా?..."

"ఛ...ఛ...అటువంటి దేం లేదు నాన్న...వారంతట వారే నన్ను పంపించి తమ పండగరోజు ఉదయం వస్తానని కూడా మాటిచ్చారు కూడా...

"అయితే తమరే శలవివ్వాలి" అని వెంకయ్యనసిగాడు.

"చూడు అయ్యర్! మనం చౌదరీ తరపున ప్రచారం చేశామా. వాడు ఓడిపోవడం వెంకయ్య గెలవడం ముమ్మాటికీ నిజం...అందులోనూ ఎలక్షనులో నిలబడ్డది ఇద్దరేగనుక, దానికి సందేహం లేదు...మామూలుగా అయితే మీ ప్రచారానికి కనీసం ఒకలక్ష అయినా ఖర్చుచేయాలిగా! ఇప్పుడంత అవసరం ఉందదు...ఖర్చులను సగానికి తగ్గించుకోవచ్చు...కాబట్టి నాకు ఇరవై వేలు కావాలి" అని ఖచ్చితంగా చెప్పేశాను.. వెంకయ్యా, అయ్యరూ లైటుకుపోయి, గుసగుసలాడుకొని వచ్చారు...

"సార్...ఇరవై కానా పెద్దది... పది అయితే"

"నాకు అక్కర్లేదు...అసలు తీరిక లేదు...మీరు వెళ్ళొచ్చు" అని నేను కసిరేసరికి, వాళ్ళిద్దరూ ఉలిక్కిపడి, నీరుకారి పోయినట్లు ఒకరి ముఖాలు ఒకరు చూచుకొని, వెంకయ్య నా రెండుచేతులూ పట్టుకొని-

"నమమాట కాదనలేం లెండి, మరి ఎలక్షను రిజల్టువచ్చాక డబ్బు అంతా ఇచ్చేస్తాను" అని బతిమాలాడు...

"ఈ లేరానికి మీరు ఒప్పుకుంటే అడ్వాన్సు యివ్వాలి" అన్నాను...

"సాయంకాలం అయిదువేలు అడ్వాన్సుగా యిస్తాం...మిగతాదుడ్డు రిజల్టు వచ్చినాక యిస్తాం" అని అయ్యరు చెప్పాడు...

"వచ్చేనెల 24వ తారీఖుకే రిజల్టు తెలుస్తుందికదా ఇరవై అయిదుఉదయంలోగా డబ్బు పూర్తిగాయిచ్చేయాలి.. తెలుసా?" అన్నాను...అందుకు అంగీకారంగ